

స్నేహం
"రంగధామ్"

# స్నేహం

9-వ పేజీ తరువాయి

"అలాగే పంపిస్తా. కాని డబ్బు వూసు ఎత్తితే వూరుకోను" అని చల్లగా, తను వచ్చిన దారిన నవ్వుతూ వెళ్లిపోయేవాడు ఆ బంధువు. రామకృష్ణగారిని, సమర్థత అనే ముడిపదార్థంతో తయారు చేశాడేమో భగవంతుడు! అనిపిస్తుంది, ఆయన నిర్వహించే కార్యాలను చూసేవా రెవరికైనా.

రవీంద్రనాధ్ ది చాలా మొహమాటపు స్వభావం. గట్టిగా ఎవరికీ జవాబు చెప్పలేడు. ఏమాట మాట్లాడితే ఎవరికేం కోపమొస్తుందో! అని భయం. గట్టిగా ఎవరైనా డబాయిస్తే, జవాబివ్వలేక ఖంగారు పడతాడు. చేతకాని తనానికి ప్రతి స్వరూపంగా అతన్ని ఎంచవచ్చు. తనకింక చదువు పూర్తి చెయ్యగల అవకాశం లేదనీ, వెంటనే ఉద్యోగ ప్రయత్నం చెయ్యాలనీ గ్రహించాడు అతను.

మొదట్లో తండ్రి స్నేహితులైన ఆఫీసర్లని కొందర్ని కలుసుకున్నాడు. ఏదైనా ఉద్యోగం ఇప్పిస్తారేమోనని. కాని అతని దురదృష్టంవల్ల ఒక్కరి దగ్గరా ఆ సమయానికి ఖాళీల్లేవు. కాళ్లరిగిపోయేటట్లు రెండు నెలలు తెలిసిన వారందరిచుట్టూ తిరిగాడు. అయినా ఏమీ లాభంలేకపోయింది. పైగా ప్రతివారు 'నీకు తప్పకుండా ఉద్యోగ మిస్తామని' వాగ్దానాలుచేసి, పది, పదిహేనురోజులు తమ చుట్టూ తిప్పించుకొని, చివరికి ఏదో కుంటిసాకు చెప్పి, మొండి చెయ్యి చూబించేవారు. ఏదో లోపాన్ని రవీంద్రనాధ్ లోనే చూబించేవారు. "ఆ బి. ఏ. పూర్తిచేసుంటే బాగుండును" అనో, "నీకు ప్లైపు రాకపోవడంవల్ల నేనేమీ సాయం చెయ్యలేక పోతున్నాను" అనో, "నీ వయస్సు కొద్దిగా ఎక్కువైపోయింది లేకపోతే మంచి ఉద్యోగ మొకటి సిద్ధంగా వుంది సుమా!" అనో, ఏవో అనేక రకాల సాకులు తాము సాయం చెయ్యలేకపోవడానికి చెప్పేవారు. మొత్తానికి వారిలో లోటువుంచుకునే వారుకారు. ధనపతి సఖుడై వుండి కూడా పరమశివుడు బిచ్చమెత్తుకోవలసివచ్చినట్లు, ఎంతో పలుకుబడీ, పేరూ, గొప్ప గొప్ప స్నేహితులూ కల రామకృష్ణగా రబ్బాయికి నూరు రూపాయల ఉద్యోగం దొరకడం అనేది కుందేటికొమ్ముగా పరిణమించింది.

రామకృష్ణగారి ముఖ్య స్నేహితులలో ఒకడైన నరసింహంగారు రవీంద్రనాథ్ పరిస్థితినిచూసి, చాలా విచారించారు. ఆయన ఆర్ట్స్ కాలేజీలోనే ఇంగ్లీషు లెక్చరరుగా పనిచేసి రిటైరయ్యారు. ఆయనకు రామకృష్ణగారి కుటుంబమంటే విపరీతమైన అభిమానం. రోజూ ఒకసారి వీరింటికివచ్చి, పరిస్థితి కొనుక్కొనందే ఆయనకు తోచేదికాదు. రామకృష్ణగారి భార్యకు అన్ని విషయాలలోనూ సహాయం చేస్తూ, సలహాలనిస్తూ, సానుభూతి చూపించేవారు. రవీంద్రనాధ్ ని ఉద్యోగాన్వేషణలో పెట్టిందీ ఆయనే. కుటుంబాన్ని నిర్వహించుకోవడం రవీంద్రనాధ్ కు చేతకాదని, వీలైనంతవరకూ అన్నిటిలోనూ తనే కలుగజేసుకొని, రామకృష్ణగారి కుటుంబానికేమేమి కావాలో అన్నీ చూస్తూండేవారు.

ఇంచుమించు ఆ ఊళ్లోవున్న ఆఫీసులు అన్నీ తిరిగి చూశాడు రవీంద్రనాధ్. కానీ లాభం లేకపోయింది. ఆఫీసర్లందరికీ రామకృష్ణగారిమీద అభిమానమున్నా, క్రియలో చూబించటానికి వారికి సాధ్యం కాలేదు. ఏరోజు విషయాలు ఆ రోజు రవీంద్రనాథ్ నరసింహంగారితో చెప్తూండేవాడు. ఆయన కొత్తగా ఏ యే ప్రయత్నాలు చెయ్యాలో, ఎవరెవరిని కలుసుకోవాలో రవీంద్రనాధ్ కి సలహా ఇస్తూండేవారు.

ఒకరోజున నరసింహంగారు, "వీళ్లెవరూ లాభం లేదురా. నా కిప్పుడు జ్ఞాపకమొచ్చింది. పార్థసారథి అని మీ నాన్న కొక స్నేహితుడుండేవాడు. గొప్ప వ్యాపారస్తుడు. పెయింట్స్ తయారుచేసే ఫ్యాక్టరీలూ, అవి అమ్మే బ్రాంచీలు అతనికి చాలా వున్నాయి. అతనికి మీ నాన్న అంటే చాలా అభిమానం. నాకెలా తెలుసుంటే, ఈ వూరిలో మా కో లెక్చరరు సత్యనారాయణ కొడుక్కి మీ నాన్న రికమెండేషను లెట రిచ్చాడు. పార్థసారథి దగ్గర కెళ్లమని అయిదేళ్లక్రిందట. వాడిపేరు సత్యమూర్తి. మీనాన్న ఇచ్చిన రికమేండేషను లెటరు చూడగానే పార్థసారథి అతనికి వెంటనే ఉద్యోగమిచ్చాడు. వా డిప్పుడు బెజవాడ బ్రాంచిలో మేనేజరుగా పని చేస్తున్నాడని విన్నాను. కాబట్టి, నువ్వు పార్థసారథిని కలుసుకుంటే నీకు తప్పకుండా ఉద్యోగం దొరుకుతుంది. ముందు బెజవాడవెళ్లి సత్యమూర్తిని కలుసుకో. వాడి ద్వారా పార్థసారథిని ఎలా కలుసుకోవాలో వాకబు చెయ్యి. సాధారణంగా, నెలకొకటి రెండుసార్లు తన బ్రాంచెస్ అన్నీ తిరగడం పార్థసారథి కలవాటని విన్నాను" అని రవీంద్రనాథ్ తో చెప్పారు.

రవీంద్రనాథ్ కి నరసింహంగారి మాటలు అంత ఉత్సాహం కలిగించలా. ఎందుచేతనంటే, ఊళ్లో వుండి, ప్రతిదినమూ తన తండ్రితో ప్రాణ స్నేహితులులా తిరిగినవాళ్లే తనకు సాయం చెయ్యకపోగా, ఎక్కడో దూరపు ఊళ్లో ఏనాడో తన తండ్రి నెరుగున్న పార్థసారథిగారు తనకు సాయం చేస్తాడంటే అతనికి నమ్మకం కలగలేదు. పైగా రైలు ఖర్చులూ, భోజనం ఖర్చులూ వగైరాలకు పాతిక రూపాయలుండాలి. ఎలాగో పాతిక రూపాయలు సంపాదించి తను వెళ్తే, అక్కడ పని దొరక్కపోతే ఈ డబ్బు ఖర్చు దండుగవుతుంది. ఆ ప్రయత్నం లాభిస్తుందని తననుకోటం లేదని నరసింహంగారితో చెప్పాడు.

"ఒరేయ్! నీ అంత చచ్చుఘటాన్ని నే నెక్కడా చూడలేదురా. అన్నిటికీ ముందరే నీళ్లు కారిపోతావేం? అన్నిరకాల ప్రయత్నాలూ చెయ్యాలి. మనలో వున్న ప్రతిభనూ, చాకచక్యాన్నీ చూబించి, అవతలివాడి అభిమానం సంపాదించాలి. వీలు చూసుకొని మన పని కానిచ్చుకోవాలి. నిన్ను చూడగానే ఎవడూ ఉద్యోగం ఇచ్చెయ్యడు. వాడికి నీ అవసరం వుందనిపించేట్లు నువ్వు ప్రవర్తించాలి. మీ నాన్నకున్న తెలివి తేటలలో నూరోవంతు నీకున్నా, ఈపాటికి ఏదో ఉద్యోగం సంపాదించేవాడివి" అన్నారు నరసింహంగారు కోపంగా.

రవీంద్రనాథ్, తండ్రియొక్క తెలివి తేటల గురించీ, ప్రతిభగురించీ చాలామందినోట అనేక సార్లు విన్నాడు. తన తండ్రికున్న సమర్థతలో—




అరవింద్ బిందీ
ఇదిశాస్త్రరీతిగాచేయబడిన సువాసనగల కుంకుమతిలకం. ఇది ఒక్కొక్కరిమనస్సుకు ఇంపైన ఆరు రంగులలో దొరుకును.
ఊదా పచ్చ రోజ
మజంట రోజ ఎఱుపు నలుపు
అరవింద్ లేబరేటరీస్
పి. ఓ. బాక్స్ 1415, మద్రాసు-17.
హైదరాబాద్ మినహా
ఆంధ్రప్రదేశ్‌నకు ఏజెంట్లు:
ప్రగతి ఏజెన్సీస్, విజయవాడ-1.

శ్రీ సాయిభక్తులకు
శ్రీ "పేరూరుశర్మ" గారి ప్రసిద్ధరచనలు
(i) శ్రీ సాయిప్రభ అను సాయి సచ్చరిత్ర (నిత్య పారాయణ గ్రంథం) రు. 3-50. (ii) శ్రీ షిర్డీ సాయినాధ మాహాత్మ్యం (వేదోక్త పూజా వ్రతకల్పం) రు. 1/- కొద్ది ప్రతులు మాత్రమే అమ్మకానికి సిద్ధంగావున్నాయి! పోస్టేజి అదనం.
శ్రీ సాయి రిలీఫ్ సర్వీసు
Po. కాకినాడ.

మీ అభిమాన రచయిత
శ్రీ ముళ్లపూడి వెంకటరమణ
రచనలు
గిరీశం లెక్చర్లు 2.00
ఋణానందలహరి 2.00
(మార్పు. చేర్పు ద్వితీయ ముద్రణ)
నవోదయ పబ్లిషర్సు,
విజయవాడ-2.

# స్నేహం

వందోవంతైనా తనకి లేదట! తన తండ్రి పోలిక ఒక్కటీ తనకి రాలేదట! తన్ను వట్టి చవటలలో లెక్క గట్టి అంతా మాట్లాడటం అతనికి పరిపాటైపోయింది. తనకి తెలిసినంతమట్టుకూ, బ్రాందీ బడ్డు సేవించటంతప్ప, తనకన్నా దేనిలో తన తండ్రి గొప్పో తెలియదు. పోనీ అదేదైనా కీలకం—సమర్థత అనేది—ఆయనకు తెలుసేమో? పోతూ, పోతూ తన చెవులో దాన్ని వూదేసి, ఆయన చనిపోయినా బాగుండేది. ఆయన ఆ పనీ, చెయ్యలేదు అనుకొని విట్టూర్చాడు రవీంద్రనాథ్.

ప్రస్తుతంలో నరసింహంగారి మాటను పాటించడం తప్ప, వేరే చెయ్యగలిగిందేమీ లేదనుకున్నాడు. రవీంద్రనాథ్. బెజవాడ బయల్దేరి వెళ్తానని నరసింహంగారితో చెప్పాడు. ఆయన తన స్నేహితుణ్ణి కలుసుకొని మాట్లాడి, పార్థసారథిగారి కంపెనీ పేరూ, బెజవాడ ఎడ్రసూ సంపాదించి రవీంద్రనాథ్‌కు తెలియపరచారు.

పెట్టే, బెడ్డింగూ పట్టుకుని రైలెక్కాడు మిస్టర్ రవీంద్రనాథ్. బి. ఏ. ఫెయిల్డు ఉద్యోగార్థియై. ఈ ప్రపంచంలో తన కొక స్థానం సంపాదించుకోవాలంటే, ఏ వ్యక్తికైనా ఎంత కష్టమో అతని కిప్పుడు తెలిసివస్తోంది. కొందరు అదృష్టవంతులకు అన్నీ వాటంతట అవే సమకూరుతాయి. కొందరికి వాటిగురించి తాపత్రయపడనవసరమే వుండదు. వాళ్ల జీవితం 'వడ్డించిన విస్తరి!' తన లాంటివారికి ఎంత ప్రయత్నించినా ఒక చిన్న ఉద్యోగమే కలిసిరాదు.

బెజవాడలో ఒక హొటల్లో రూము అద్దెకు తీసుకొన్నాడు. స్నానం, భోజనం వగైరాలు కానిచ్చి, కాస్త శుభ్రమైన బట్టలు, వున్నవాట్లో ఏరి, వేసుకొని బయల్దేరాడు రవీంద్రనాథ్.

ఆ సమయంలో రవీంద్రనాథ్‌ని చూసిన వాళ్లెవరైనా, ఏదో పెద్ద వ్యథతో బాధపడుతున్న యువకుడు, పాపం! అనుకుంటారు. హాయిగా ఆడుతూ, పాడుతూ (రవీంద్రనాథ్‌కి, ఆట సంగతెలా వున్నా, సినిమా పాటలు కొన్ని వచ్చును) తిరగవలసిన వయస్సులో, ఉద్యోగంకోసం ఎక్కే గుమ్మం అయింది అతని బ్రతుకు! అందువలన అతని మొహంలో ఏదో అస్పష్టమైన వేదనా, చూపుల్లో భరింపరాని దిగులూ (ఆదిగులువల్లే తనకు కొద్దిదూరంలో ప్రక్కనే నడుస్తున్న ఒక చక్కని అమ్మాయిని కూడా అతనుగమనించలేదు) నడుంవంచేసి ముందుకు పడిపోతున్నాడేమోననిపించే నడకా, (ఆ నడకవల్లే ఎదురుగుండా—తన బృహత్‌శరీరాన్ని అతి జాగ్రత్తగా మోసుకుంటూ, మందయానంతో వస్తున్న ఒక ఏభైయేళ్ల వయస్సు గలిగి, సరిగ్గా అన్నే అంగుళాల నడుము కొల్త గలిగిన గజగమనకు 'డాష్' ఇచ్చి ఆవిడ దగ్గర్నించి నాలుగు ఆశీర్వచనాలు పుచ్చుకొని వాటికి రెట్టింపు 'సారీ'లు ఆవిడ కిచ్చేసి తన మానాన తను పోతూ) దారేపోయేవారికి కొందరికి అతని నొక వింతవ్యక్తిగా కన్పించేట్టు చేశాయి కాని అందరికీ కాదు! ఎందువల్లనంటే కొందరికి ప్రకృతి, సిద్ధంగా కొంత కళాత్మక దృష్టి వుంటుంది. అంటే మామూలుగా ప్రకృతిలో అందరికీ కన్పించని అందం వాళ్లకిట్టే కన్పిస్తుంది. వూరికే గజిబిజిగా పెరిగి పోయిన చెట్లూ, చేమలూ, వాటికిపూసే పువ్వులూ కాయలు మొదలైన వాటిని చూసి, 'ఆహా! ఎంత రమణీయంగావుంది ప్రకృతి, అంటారు వాళ్లు. రోజూ మామూలుగా అస్తమించే సూర్యుణ్ణి, ఆకాశాన్నీ చూసి, 'ఓహా! సంధ్య వెలుగులు ఎంత విచిత్రంగా వున్నాయి!' అని కూడా అనేస్తారు. అచ్చు, అలాటి 'కళాదృష్టి' గలిగిన అమ్మాయే రవీంద్రనాథ్ ప్రక్కన,కొద్ది దూరంలోనడుస్తోం(ది).

ఆ అమ్మాయిపేరు లీల. వయస్సు పందొమ్మిది. అందమైనదనే చెప్పాలి.

లీల రవీంద్రనాథ్ యొక్క మొహంలో, అందాన్నీ, అమాయకతనీ చూసింది. అతని మొహంమీద జుట్టు కొద్దిగా పడివుండడం, అతని ధ్యాస ఎక్కడో వుండడం లాటి లక్షణాలు, ఆమె దృష్టిలో అతని నొక 'రొమాంటిక్ హీరో'ని చేశాయి. దిగులుతో కూడిన అతని కళ్లు, ఆమెకు చాలా అందంగా కన్పించాయి.

ఇద్దరూ ప్రక్క ప్రక్కనే చాలాదూరం నడిచి ఒక పెద్ద మేడ దగ్గరకు వెళ్లారు. ఆ మేడముందు రవీంద్రనాథ్ ఆగి, అక్కడ కట్టిన బోర్డును పరిశీలించసాగాడు. లీల అనే అమ్మాయి, ఆ మేడమెట్లు ఎక్కి పైకి వెళ్లిపోయింది. ఆ విషయం కూడా రవీంద్రనాథ్ గమనించలేదు. ఆ అమ్మాయి దృష్టి మాత్రం రవీంద్రనాథ్ మీదే వుండడంవల్ల, అతను ఆ బోర్డునుచూసి సంతృప్తిపడ్డాడనీ, తన వెనకాలే మెట్లు ఎక్కి మేడమీదకువస్తున్నాడనీగ్రహించింది.

రవీంద్రనాథ్ చూసిన బోర్డుమీద, "రాయల్ పెయింట్స్ కంపెనీ, బ్రాంచి ఆఫీసు విజయవాడ' అని వుంది. మేడమీదవున్న ఆఫీసుకువెళ్లి, అక్కడొక గుమస్తాతో తను, మేనేజరు సత్యమూర్తిని కలియగోరుతున్నానని చెప్పాడు రవీంద్రనాథ్. ఆ గుమస్తా, ఒక ప్యూన్‌నిపిల్చి, రవీంద్రనాథ్‌ని మేనేజరుగారివద్దకు తీసుకు వెళ్లమని చెప్పాడు. మేనేజరుగారింకా ఆఫీసుకు రాలేదనీ, రాగానే తీసుకు వెళ్తాననీ, అంతవరకూ అక్కడొక కుర్చీమీద కూర్చోమనీ ప్యూన్ రవీంద్రనాథ్‌తో చెప్పాడు.

ప్యూన్ చూపించిన కుర్చీలో కూర్చొని ఆఫీసంతా కలయచూశాడు రవీంద్రనాద్. అయిదుగురు గుమస్తాలు వివిధశాఖలలో పని చేస్తున్నట్లు కన్పించింది. ఒక లేడీ టైపిస్టు కూడా......ఆమె వైపు ఒక నిముషమాత్రం చూసి, తల తిప్పేసుకున్నాడు రవీంద్రనాథ్. అతనికి, లేడీ టైపిస్టుల్ని పరిశీలనగాచూసే మనస్థితిలేదు.

అయిదేళ్లక్రితం వట్టి అనామకుడైన ఒక వ్యక్తి తన తండ్రి రికమెండేషన్‌వల్ల ఇంత మంచి ఆఫీసుకి మేనేజరయ్యాడు. తను కేవలం రామకృష్ణగా రబ్బాయి నని చెప్తే, ఈ మాత్రపు వుద్యోగమైనా ఇవ్వరా పార్థసారథిగారు? అయినా, ఎమో! ఈ రెండు నెలలబట్టీ తనకు కలుగుతున్న అనుభవాలుచూస్తుంటే 'పోనీ మేనేజరవక్కరలేదు. ఒక గుమస్తా ఉద్యోగమిచ్చినా చాలు' అనిపిస్తోంది. అంత మాత్రం ఆయన సాయం చెయ్యడా? అని ఆలోచిస్తూ కూచున్నాడు రవీంద్రనాథ్.

మేనేజరు సత్యమూర్తిగారు ఒక అరగంట గడిచాక వచ్చారు. ఆయనను రవీంద్రనాథ్ కలుసుకొన్నాడు. రామకృష్ణ గారి అబ్బాయని తెలిసి, అతన్ని


పండిత
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

RATNAM'S N-OIL
(పైపూతకుమాత్రమే)
అంగసరములు బలహీనతి చెంది, చిన్నదినదిగ తిరిగి యథాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.
డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904)
ములక పేటబిల్డింగ్స్, ఆజంపూరామార్కెట్ వద్ద, హైదరాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)

ఉచితము
"కాశ్మీర్ బ్యూటీ"
6 గజముల చేనేత చీరలధరలు ఆశ్చర్యకరంగా తగ్గింపబడినవి. 6 గజముల చీర రు8/-. (అసలు ధర రు. 12) 2 చీరలు రు 15/- 3 చీరలు రు21/- పోస్టేజీతో సహా. 3 చీరలుకొనువారికి సిల్కు బ్లౌస్ & క్రొత్త సంవత్సర డైరీ ఉచితము.

SATISH & CO (A.P.M)
Jama Masjid, Delhi-6.

మంచి పుస్తకాలు
జీవిత రహస్యాలు - మీ దాంపత్యసుఖానికి అనేక కామసూత్రాలు - రూ 3-50
యువతి - స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు రూ 3-50
సంతానము - గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు రూ 3 50
ఆమ్మక రహస్యాలు:- వ్యాపారంలో లక్షలు సంపాదించే అనేక కొత్తదారులు రూ 6-00
ఉద్యోగదర్శిని:- మనదేశంలోని అన్నిరకాల ఉద్యోగాలు, అర్హతలు, పొందే మార్గాలు రూ5-00
ఆత్మజ్ఞానము:- శరీరానంతరం ఆత్మను గురించిన నవీన శాస్త్ర పరిశోధనలు. రూ 2-50
పోష్టు ఖర్చులుచితం క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి పి పోస్టుద్వారా మీయింటికి పంపబడును
దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్ర

## పూవు మీ అదృష్టం చెప్పగలదు




మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నదీ, మీ సరియైన చర్యనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్ను వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైనపంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.






సువాసన గలదీ, మెత్తనిదీ 'హేజలైన్' టాల్కం

ముఖమలువంటి మెత్తని పౌడరు

గాలివలె తేలిక అయినా, మెత్తనైనా, నాజూకు అయిన సువాసనగలా 'హేజలైన్' టాల్కం పౌడరు చెమటను నెమ్మదిగా పీల్చి, మీ చర్మాన్ని రోజంతా పూవులా తాజాగా వుంచుతుంది. 'హేజలైన్' టాల్కం పౌడరు, నీలం-తెలుపు-బంగారు రంగులుగల అందమైన డబ్బాలో ప్రతిచోటా దొరుకుతుంది.

'హేజలైన్' టాల్కం పౌడరు బరోస్ వెల్కం ఉత్పత్తి


## స్నేహం

సత్యమూర్తిగారు చాలా గౌరవించారు. రామకృష్ణగారు ఎలా చనిపోయినదీ, అప్పటినుంచీ తమ కుటుంబం ఎంత అవస్థపడుతున్నదీ, అన్ని విషయాలూ రవీంద్రనాథ్ ఆయనతో చెప్పాడు. తను ఉద్యోగంకోసం ప్రయత్నిస్తూ, తన తండ్రి స్నేహితుల్ని చాలా మందిని కలిశాననీ, కాని ఎవ్వరూ సాయం చెయ్యలేదనీ చెప్పాడు. పార్థసారధిగారు తన తండ్రి ముఖ్యస్నేహితులలో ఒకడని తెలిసిందనీ, ఆయనను కలుసుకుంటే ఏమైనా ఉద్యోగం దొరకవచ్చునని తెలిసి వచ్చానని చెప్పాడు. సత్యమూర్తిగారు అతను చెప్పిన మాటలన్నీ సావకాశంగా విన్నారు. రెండు నిముషాలు ఆలోచించారు.

"మిస్టర్ రవీంద్రనాథ్, మీ పరిస్థితిని చూస్తుంటే నాకు చాలా జాలి వేస్తోంది. నా చేతిలో ఏమాత్రం శక్తి వున్నా మీకు తప్పక సాయం చేసేవాణ్ణి. పార్థసారధిగారు మీరనుకున్నంత సహృదయులు కారు. ఆయన యిప్పుడు, కంపెనీలో కొత్తగా ఎవర్నీ వేసుకోవద్దని మాకు 'ఇన్‌స్ట్రక్షన్సు' ఇచ్చారు. నిజానికి ఆయన్నని కూడా ఏమీ లాభంలేదు. రెండు సంవత్సరాలనుంచీ కంపెనీ నష్టంలో నడుస్తోంది. అటువంటి సమయంలో న్యాయానికి వున్నవాళ్లనే తీసెయ్యవలసిన పరిస్థితి. అయినా నేను ఆయనతో అనేక విధాల చెప్పి, ఒప్పించి, ఎవర్నీ తీసెయ్యకుండా చూస్తున్నాను" అని చెప్పాడు సత్యమూర్తి రవీంద్రనాథ్ తో.

తన దురదృష్టం ఎక్కడికి తను వెళ్లినా తన వెంటే వస్తోందని రవీంద్రనాథ్ విచారించాడు. పోనీ, ఈ కంపెనీ కాకపోతే మరొక కంపెనీ దేన్లోనైనా పార్థసారధిగారి ద్వారా ప్రయత్నించమని తనకు నరసింహంగారు చెప్పిన మాటలు జ్ఞాపకమొచ్చాయి.

"పార్థసారధిగారి నెలాగైనా కలిసి మాట్లాడాలి. ఆయన ఎప్పుడు వస్తారు?" అని రవీంద్రనాథ్ సత్యమూర్తి నడిగాడు.

"అబ్బే! ఆయనతో మాట్లాడి లాభంలేదు. పరిస్థితంతా నేను విపులంగా చెప్పానుగా."

"అవుననుకోండి. పోనీ మీ కంపెనీలో కాకపోతే మరో కంపెనీలోనైనా ఆయనగారిద్వారా ఉద్యోగం సంపాదించవచ్చునేమోననే ఆశకొద్దీ అడుగుతున్నాను. ప్రస్తుతంలో ఆయన ఎప్పుడు వచ్చేదీ చెప్తే, ఆయన వచ్చేవరకూ ఈ వూళ్లోవుండి, ఆయన వచ్చాక ఆయనను ఒకసారి కలిసి వెళ్తాను."

రవీంద్రనాద్అన్న ఈ మాటలువిని, సత్యమూర్తి కొద్ది క్షణాలు ఆలోచించాడు. తరువాత, "ఆయన ఎప్పుడు వస్తారో ఎవరికీ తెలియదు. మద్రాసులో నివసిస్తున్నారు. ఆయనకు బుద్ధిపుడితే, కారులో రావచ్చు. లేదా ప్లేన్‌లోనైనా రావచ్చు" అని అన్నాడు.

"అయితే మద్రాసే వెళ్ళి కలుస్తాను" అన్నాడు రవీంద్రనాథ్, సత్యమూర్తిగారి సలహాను కూడా తెలుసుకోగోరుతున్నట్లు మొహంపెట్టి.

సత్యమూర్తి అలా లాభం లేదన్నట్లు తలూచాడు. కాస్సేపు నిశ్శబ్దంగా వూరుకున్నాడు. రవీంద్రనాథ్ కి అతనేదో ఆలోచిస్తున్నట్లు కనిపించింది.

కొంచెంసేపు ఆలోచించిన తరువాత సత్యమూర్తి, "స్నేహితులు ఆపదలో వున్నారా అంటే నాకు అన్నం నీళ్లూ సయించవు. మీకు పార్థసారథిగారిని కలుసుకోవటంవల్ల ఏమీ ప్రయోజనంలేదని ముందే చెబుతున్నా. నేను మట్టుకు నాకు చేతనైన సహాయం మీకు చెయ్యలేకుండా ఉండలేను."

"పోనీ మీకు ఇంకే కంపెనీవాళ్ళు అయినా తెలిస్తే"

"ఆ, మనకున్న శ్రద్ధ వాళ్లకుంటుందా? ఈ కంపెనీలోనే ఏదో 'వేకెన్సీ' సృష్టించడానికి ప్రయత్నిస్తాను. మీకోసంఎంతకష్టపడవలసివచ్చినాపడ్తాను. ఏదో ఒక కుటుంబానికి కాస్త సాయం చెయ్యగలిగామంటే, ఎవరి సంగతెలా వున్నా, భగవంతుడు సంతోషిస్తాడు."

"నా గురించి మీకు శ్రమ అయ్యేట్టుంది."

"శ్రమకేముంది! రే పీపాటికి మీరు నన్ను వచ్చి కలిశారంటే ఏ విషయమూ చెప్తాను" అన్నాడు సత్యమూర్తి.

మొదట్లో నిరుత్సాహంగా మాట్లాడినా, తరువాత ఏదైనా సాయం చేస్తానని మాటిచ్చినందుకు సత్యమూర్తిని ఎంతో మెచ్చుకుంటూ, మర్నాడు మళ్లీ కలుస్తానని రవీంద్రనాథ్ వెళ్లిపోయాడు.

ఇన్నాళ్లకు తన కొక ఆశాకిరణం కన్పించినందుకు రవీంద్రనాథ్ హృదయం ఆనందంతో నిండిపోయింది. సత్యమూర్తి సాయం చేస్తానన్నాడు! ఏదైనా 'వేకెన్సీ' సృష్టిస్తా నన్నాడు! నిజంగా అతను ఎంతో మంచివాడు! అతని మాటల్నిబట్టి చూస్తుంటే పార్థసారథిగార్ని కలుసుకొని కూడా లాభంలేదు. సత్యమూర్తే ఏదైనా ఉపకారంచేస్తే చెయ్యాలి. ఆరోజల్లా రవీంద్రనాథ్, హుషారుగా బెజవాడంతా తిరుగుతూ గడిపేశాడు.

మరునాడు రవీంద్రనాథ్ ఆఫీసుకు వెళ్తూంటే అతనిలో దిగులుగాని, తొందరగాని లేవు. సరదాగా మెల్లిగా, పరీక్ష పేసయినట్టు మునుపే తెలిసిన కుర్రాడు పేపరు చూస్తున్నట్టు, ధీమాగా నడువసాగాడు. అతని కళ్లకి స్పష్టంగా తనకు కొద్దిదూరంలో నడుస్తూ, అప్పుడప్పుడు తనవైపు చూస్తున్న ఒక అమ్మాయి కన్పించింది. ముందర ఆమె నెక్కడో చూసినట్లుందనుకొన్నాడు. తరువాత జ్ఞాపక మొచ్చింది. ఆమె రాయల్ పెయింట్స్ కంపెనీలో టైపిస్టు!

రవీంద్రనాథ్ చాలా అమాయకుడు. అతని దృష్టిలో ఆడా మగా తేడాలేదు. ఎలాటివారితోనైనా, చాలా చనువుగా మాట్లాడతాడు. అతన్ని దిగులు ఆవేశిస్తే, పాతాళానికి క్రుంగిపోతాడు. సంతోషం వస్తే ఆకాశాన్నంటుతాడు. రాయల్ పెయింట్స్ కంపెనీ రవి దృష్టిలో ఒకపెద్ద ఆశాజ్యోతి! అందులో పనిచేసేవారంతా తన ఆత్మ బంధువులన్నమాటే! పైగా, ఈ అమ్మాయి టైపిస్టు. ఈమెతో తనకు చాలా అవసరముంటుంది. గబగబ ఆమెవద్దకు వెళ్లాడు.

"ఏమండీ! మీరు ఆఫీసుకి వెళ్తున్నారా?"

లీల, రవీంద్రనాథ్ వైపు ఒకసారి చూసి, తల వంచుకుని కొంచెం బెట్టుగా, "అవును" అని సమాధానం ఇచ్చింది. ఆమె గొంతుక, 'ఇలా కొత్తవాళ్ళ ఆమెని పలకరించటం ఆమెకు చాలా కోపం తెప్పిస్తుంది' అని సూచన ఇచ్చేట్లుంది. రవీంద్రనాథ్ అలాటివి గమనించడు. అతనికి, తన మనసులోవున్న మాటల్ని పైకి అనెయ్యడమేగాని, ఎదుటివారి మనస్సులోని వూహల్ని పసిగట్టగల శక్తిలేదు.

"నిన్న మిమ్మల్ని ఆఫీసులో చూశాను. ఈ ఊళ్లో నా కెవరూ తెలియదండీ. పాపం! సత్యమూర్తిగారు చాలా మంచివారు. నా కష్టపరిస్థితిని చూసి ఉద్యోగం ఇస్తా నన్నారు. అసలు నేను పార్థసారథిగారిమీద ఎంతో ఆశ పెట్టుకున్నాను. కాని ఆయనవల్ల లాభంలేదని మేనేజరుగారు చెప్పారు. మీకు పార్థసారథిగారు తెలుసనుకుంటాను."

"తెలుసు" అంది లీల, రవీంద్రనాథ్ యొక్క భోళా మనసును క్రమంగా అర్థం చేసుకుంటూ.

"ఆయన మా నాన్నగారూ స్నేహితులు. అయితేనేం? ఆయనకు కంపెనీ పరిస్థితి ప్రోత్సాహకరంగా లేదట. ఎవర్నో కొందర్ని ఉద్యోగంలోంచి తీసేద్దామని కూడా అనుకున్నారట. సత్యమూర్తిగారు అడ్డుపడి తీసెయ్యనివ్వలేదట. నిజంగా చాలా మంచి పని చేశా రాయన. ఆయన చాలా ఉపకారబుద్ధిలా వున్నారు. ఏమంటారు?"

లీల, తన బెట్టు చాలావరకూ సడలించింది. ఆమె సాధారణంగా మగవారినెవ్వరినీ తనవద్దకు చేరనివ్వదు. వారిని చాలాదూరంలోవుంచి మాట్లాడుతుంది. చనువిస్తే ప్రతిమగవాడు హద్దు మీరడానికి చూస్తాడనీ, అలా లోకువైన తరువాత ఆ స్త్రీని గడ్డిపోచకన్నా హీనంగా చూస్తాడనీ ఆమెకు తెలుసు. ఆమె మెట్రిక్ పాసై, షార్టుహేండు, టైపురైటింగ్ నేర్చుకొంది. తండ్రికి కొంత చేదోడు వాదోడుగా వుందామని ఉద్యోగంలో చేరింది. రవీంద్రనాథ్ ని చూసిన దగ్గర్నుంచీ అతనిలో, ఇంతవరకూ తనకు ఎవరిలోనూ కన్పించని ఆకర్షణ ఆమెకు కన్పించింది.

"అలాగే అందరూ అంటారు" అంది.

"బహుశా నాకేదో ఉద్యోగం ఇస్తారనుకుంటాను."

లీల తల వూపింది. ఇంతట్లోకి ఇద్దరూ ఆఫీసు దగ్గరకు వచ్చేశారు. లీల మేడ ఎక్కి తన సీటులోకి వెళ్లిపోయింది.

సత్యమూర్తి ఆవాళ త్వరగానే ఆఫీసుకు వచ్చాడు. రవీంద్రనాథ్ అతని రూములో ప్రవేశించగానే, సత్యమూర్తి, "మీ విషయమే తీవ్రంగా ఆలోచిస్తున్నాను. మీకు పనిచెయ్యడంలో పూర్వానుభవమేమీ వున్నట్లు మీరు చెప్పలేదు" అన్నాడు.

"నే నింతకు మునుపెక్కడా పని చెయ్యలేదు."

"అదే పెద్దచిక్కు. ఆఫీసులో ఏదైనా 'సీటు' ఇద్దామంటే మీకు ఆఫీసు సంగతి బొత్తిగా తెలియదు. పోనీ సేల్సుమాన్‌గా వేసుకుందామంటే, దానికి ఎంతో కష్టపడాలి. ఎందరి చుట్టూనో తిరగాలి. ఓర్పూ, సహనం, శరీర బలం ఇవన్నీ వుండాలి."

"కష్టపడి పనిచెయ్యటానికే ప్రయత్నిస్తాను, మీరు ఏ పని ఇచ్చినా చెయ్యగలను."

సత్యమూర్తి కొద్దిగా ఆలోచించి, "సరే ప్రస్తుతానికి 'సేల్సుమాన్'గా చేరండి" అన్నాడు.

రవీంద్రనాథ్ మొహం ఆనందంతో వికసించింది. ఎలాగో కష్టపడి తానొక ఉద్యోగి కాగలిగానని తృప్తి కలిగింది. సత్యమూర్తిద్వారా తాను చేయవలసిన ఉద్యోగపు వివరాలన్నీ తెలుసుకున్నాడు. బెజ


'ఆంధ్రసచిత్రవారపత్రిక'లో
ప్రకటనలు మీవ్యాపారాభివృద్ధికి
తోడ్పడుతాయి.

స్థాపితం1920
రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు)
గోపాలపురం
తూ.గో.జిల్లా
కుష్ఠు బొల్లి మేహవాడ
వగైరా చర్మ సుఖ వ్యాధులకు
శాస్త్రీయ- ప్రత్యేక చికిత్స.
ఆయుర్వేద ఔషధములు లభించును
→ కేటలాగు సలహా ఉచితము

ఉచిత బహుమానం
మీ వార్షికోత్సవం కోసం



ఈ స్టీల్ కేసగల ప్రీం వాచి (స్వప్) మీ భార్యకు మరియు మీ కుమారునికి ఉపయుక్తమైనది, ఉచితంగా పంపబడును, మీరు దిగువ క్యాలెండర్ వాచీలలో ఏ ఒక్కటికైనా ఆర్డరు యిస్తే చాలు.



"మారిసన్" స్విస్ నిర్మాణం.
వాటర్ ప్రూఫ్, దానంతట అదే రోజు తేదీలు మారే క్యాలెండర్ గంది.
సైజులు: 9¾, 10½ అండ్ 11.
5 సంవత్సరముల గ్యారంటీ

| No. | | Jewels | Rs. nP. |
|---|---|---|---|
| 211 | All steel case | 30 | 116—00 |
| 212 | Rolledgold case | 30 | 111—11 |
| 213 | All steel case | 25 | 110—00 |
| 214 | Rolledgold case | 25 | 105—00 |
| 215 | All steel case | 23 | 99—99 |
| 216 | Rolledgold case | 23 | 97—00 |
| 217 | All Steel case | 21 | 95—00 |
| 218 | Rolledgold case | 21 | 90—90 |
| 219 | Rolledgold case Non W/P. | 21 | 88—88 |

ఈ సదుపాయం ప్రప్రథమం;
మరల లభించదు.
MORISON WATCH CO.,
232, Dr. D. N. Road, Fort,
Tel :- 264192 BOMBAY-1.
TEL

వాడలోనే తన మకాం వుండాలనీ, నెలకు యిరవై రోజులు ఆ చుట్టుపట్లవున్న వూళ్లన్నీ తిరిగి, రాయల్ పెయింట్సుకు 'సేల్సు' సంపాదించాలనీ, తక్కిన పది రోజులూ ఆఫీసులో పని చేస్తూ, ఆఫీసు పనిలో కూడా అనుభవం సంపాదించాలనీ తెలుసుకున్నాడు. ఇది కేవలం అతని అర్హతను పరిశీలించటానికేననీ, ఆరునెలలు(అప్రంటీస్) శిక్షణాకాలంక్రింద పరిగణింపబడుతుందనీ, తరువాత ఖాయం చేస్తామనీ సత్యమూర్తి చెప్పాడు.

తనకు ఇంత గొప్ప ఉపకారం చేసినందుకు సత్యమూర్తిని రవీంద్రనాథ్ ఎంతో అభినందించాడు. తను కేవలం పరోపకారబుద్ధితో ప్రవర్తించే మనిషిననీ, పార్థసారథిగారిని అడగనైనా అడగకుండా ఈ ఏర్పాటు చేశాననీ, ఒకవేళ ఆయనకు తెలిసి తనను — ఇలా అడిగిన వాళ్లందరికీ ఉద్యోగా లిచ్చేస్తే ఎలాగ?— అని కోప్పడినా అందుకు తను సిద్ధపడివున్నానని చెప్పాడు సత్యమూర్తి. అతని మంచి తనానికి రవీంద్రనాథ్ ఎంతో విస్మయుడై, అతనంటే ఎనలేని గౌరవాన్ని చూపించడం ఆరంభించాడు. సత్యమూర్తి, రవీంద్రనాథ్ కి ఎన్నో నీతులు బోధించాడు. 'సర్వీస్ అంటే ఏమిటో తెలుసుకోవాలన్నాడు. పై అధికార్లకు ఎప్పుడూ వినయ విధేయతలు చూపిస్తూ మెలగా లన్నాడు. ముఖ్యంగా తను చెప్పినట్లు రవీంద్రనాద్ తు. చ. తప్పకుండా నడిస్తే చాలా పైకి వస్తాడన్నాడు. తప్పకుండా అలాగే ప్రవర్తిస్తానని రవీంద్రనాథ్ సత్యమూర్తికి హామీ యిచ్చాడు.

ఉద్యోగం ఏర్పాటయింది కాబట్టి, తను వుండ

# స్నేహం

డానికి రూము ఒకటి చూసుకోవాలనుకున్నాడు రవీంద్రనాథ్. అతనికి రాయల్ పెయింట్సు కంపెనీ ఆఫీసులో, సత్యమూర్తి తరువాత నచ్చిన వ్యక్తి టైపిస్టు లీల. తక్కిన గుమస్తాల ధోరణి చాలా ముభావంగా కన్పించడంవల్ల వారితో రవీంద్రనాథ్ ఎక్కువ మాట్లాడలేదు. సాయంకాలం లీల ఆఫీసునుంచి వచ్చేస్తూంటే ఆమెను మళ్లీ కలుసుకుని ఆమెతో నడుస్తూ, మాట్లాడడం ప్రారంభించాడు రవీంద్రనాథ్. లీల కూడా అతనిది కల్లా కపటంలేని హృదయమని గ్రహించి, అతనితో బెట్టు లేకుండా మాట్లాడ నారంభించింది.

ఆమెతో తనకుద్యోగం దొరకడం ఎంత అవసరమో, తను ఎన్ని చికాకులు పడ్డాడో, ఇప్పు డీ ఉద్యోగం దొరికిందని తెలిస్తే తన తల్లీ, చెల్లెళ్లూ ఎంత సంతోషిస్తారో అన్నీ చెప్పసాగాడు. అతను చెప్పే మాటల్ని వింటూ, మధ్య మధ్య చాలా దూరం అతనితో కలిసి నడిచింది.

"మీరు ప్రస్తుతం ఎక్కడ వుంటున్నారు?" అని అడిగింది లీల

"హొటల్లో వుంటున్నానండి. అన్నట్టు మరచాను. అదొక సమస్య పరిష్కరించాలండీ. ప్రస్తుతం నా కొక రూము కావాలి. దానికి ఎలా ప్రయత్నించాలో ఏమిటో? నరసింహం మామయ్యకు రాస్తాను. ఆయనవస్తే నాకొక మంచి రూము చూసిపెడ్తారు.

లీలకు నవ్వు వచ్చింది. కాని అణిచేసుకుంది. "రూము వెతకడంకోసం ఆయనెందుకు లెండి. మీరే వెతుక్కోవచ్చు" అంది.

"అబ్బే! అలా లాభం లేదండి. అద్దె విషయం మాట్లాడడం నాకు తెలియదు. అయినా, బోలెడు మంచి చెడ్డలు చూడాలి" అన్నాడు రవీంద్రనాథ్ అదంత సామాన్యమైన విషయం కాదన్నట్టు.

"మీ కభ్యంతరం లేకపోతే, మా యింట్లో ఒక గది ఖాళీగావుంది. అది మేము ఎవరికైనా అద్దెకిస్తూ వుంటాం. ప్రస్తుతం అందులో మీరు దిగవచ్చు" అంది లీల.

"రక్షించారు. అద్దె ఎంత?"

"ముందర మీరు రూము చూసుకోండి. తరువాత అద్దె విషయం మా నాన్నగారితో మాట్లాడొచ్చు."


"గట్టి చిక్కు తెచ్చిపెట్టారే. అలాటి వ్యవహారాలు పరిష్కారం చెయ్యడం నావల్లకాదు" అన్నాడు రవీంద్రనాథ్ చేతకానితనం ప్రకటిస్తూ?.

లీల నవ్వుతూ, "అందులో పెద్ద విశేషమేముంది మునువున్నవాళ్లు ఎంతిచ్చారో, మీరూ అంతే ఇస్తారు" అంది

"రైట్. మంచి ఉపాయం చెప్పారు. పదండి" అన్నాడు రవీంద్రనాన్. లీల తమ యిల్లు కొద్ది దూరంలోనే వుందని చెప్పింది. మొత్తానికి లీల ఇల్లు ఆఫీసుకు దూరంగానే వుంది.

(సశేషం)


బిన్టెక్స్
చేనేత వస్త్రాలు
చెక్కుచెదరని—రంగుచెరగని—చక్కటి బట్టలు
బిన్నీవారి సహాయ సహకారాలతో తయారై విక్రయించబడుతున్నాయి




బిన్టెక్స్ చేనేత వస్త్రాలను మీరు నమ్మకంగా తెప్పించుకోవచ్చు. గట్టి దారమే వాడాలని ఖచ్చితంగా చెప్పి చేయిస్తారు బిన్నీవారు. సాంకేతిక విషయాలలో సలహాలు, డిజైన్లలో సూచనలూ ఇచ్చి తోడ్పడతారు. రంగు వెలిసిపోకుండా, బట్ట చిరిగి పోకుండా కొలతలు ఖచ్చితంగా ఉండేలా కట్టుదిట్టంగా తయారయేట్లు చూస్తారు. మా అనుమతిపొంది, ఈ క్రింది బోర్డును ప్రదర్శించే బిన్నీమిల్స్ స్టాకిస్టులవద్ద బిన్టెక్స్ చేనేత వస్త్రాలు దొరుకుతాయి.

WE STOCK
QUALITY FABRICS
THE BUCKINGHAM & CARNATIC CY LTD MADRAS
THE BANGALORE WOOLLEN, COTTON & SILK MILLS CY LTD BANGALORE
Subsidiaries of:—
BINNY & CO. (MADRAS) LTD

బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్, మద్రాసు

IWT/BY/BX-1390)




(గతసంచిక తరువాయి)

లీలా తండ్రి రైల్వేలో పనిచేసి రిటైరయ్యాడు. ఆయనకు ముగ్గురు ఆడపిల్లలు వున్నారు. అతను అనారోగ్యంవల్ల బయటికి ఎక్కడికీ కదలలేడు. రిటైరయినప్పుడు వచ్చిన డబ్బుతో ఒక్కయిల్లు మాత్రం కట్టాడు. ఆ యింట్లో, ముందర గదిని ఎవరైనా మర్యాదస్తులకు అద్దెకిస్తూండేవారు.

రవీంద్రనాథ్‌ను తన తండ్రికి లీల పరిచయం చేసింది. లీల తండ్రి విశ్వనాథంగారు అతనిగురించి వివరాలన్నీ అడిగారు. అతని తండ్రియైన రామ కృష్ణగారిగురించి కొందరు మిత్రుల ద్వారా తను విన్నానని చెప్పారు. రాయల్ పెయింట్స్ కంపెనీలో ఉద్యోగము అతనికి దొరికిందని చాలా సంతోషించారు. రూము చూపించి అద్దె, మొదలైన వివరాలు చెప్పి, రవీంద్రనాథ్‌ను మరునాడే వచ్చి రూములో ప్రవేశించమని చెప్పారు, విశ్వనాథం గారు.

ఆయన చెప్పినట్లే రవీంద్రనాథ్ మరునాడే ఆ రూములో ప్రవేశించాడు. విశ్వనాథంగారి కుటుంబమంతా అతన్ని చాలా ఆత్మీయతతో చూస్తూండడం వల్ల, అతని కెంతో ఆనందమైంది.

ఉద్యోగంలో ప్రవేశించిన వారం రోజుల వరకూ ఆఫీసులోనే పనిచేసి, పెయింట్సు ఎలా అమ్మాలో, ఆర్డర్సు ఏవిధంగా 'బుక్' చెయ్యాలో, ఏ యే వ్యాపారస్థుల్ని కలుసుకోవాలో, వారితో ఏవిధంగా మాట్లాడాలో మొదలైన విషయాల్ని నేర్చుకున్నాడు రవీంద్రనాథ్.

లీలకి ఉద్యోగం చేస్తుండడంవల్ల కొంత స్వేచ్ఛా ప్రవర్తన అలవడింది. మగవారితో కలిసి మెలిసి సమానంగా తిరుగగలదు. ఆమె ప్రవర్తనను ఇంట్లో వారెవరూ ప్రశ్నించరు. కాని ఆమే స్వయం శిక్షణతో మెలుగుతుంది. ఆఫీసులోగాని, బయటగాని మగవారితో చనువుగా మాట్లాడుతుంది. మళ్లీ తగినంత దూరంలో వారినుంచుతుంది. సత్యమూర్తి మొదట్లో ఆమె చనువుగా మెసలడాన్ని అపార్థం చేసుకుని ప్రవర్తించబోయాడు. కాని ఆమె స్పష్టంగా తా నటువంటి స్త్రీని కానని, అవసరమైతే వుద్యోగానికి రాజీనామా ఇస్తానని చెప్పింది. అప్పటి నుంచీ ఆమె జోలి కెవరూ పోరు.

నిజానికి స్త్రీ గాని, పురుషుడుగాని చూసిన వారందరివల్లా ఆకర్షింపబడరు. అనేక మందిని చూడగా చూడగా ఏ ఒక్క వ్యక్తిలోనో కొన్ని ప్రత్యేకతలు కన్పించి, వారియందే వ్యక్తికి ఆకర్షణ కలుగుతుంది. అది క్రమేణా అభివృద్ధి చెందుతుంది. మగవారితో చనువుగా తిరుగుతూ, వారి నదుపులో పెట్టగలిగిందంటే, లీలను మగవాళ్లందరిలోనూ ఏ ఒక్కడూ ఆకర్షించలేకపోవడమే కారణం. ఆమె మనస్సును కదల్చగల శక్తి వారిలో లేదు. అది ప్రయత్న పూర్వకంగా అలవడేదికాదు. స్వతః సిద్ధంగా వ్యక్తిలో వుండాలి. కొందరు పురుషులు ఆమె ననేక విధాల ఆకర్షించాలని ప్రయత్నించారు. ఆమెముందు తమ గొప్పలను అనేక విధాలుగా ప్రదర్శించారు. ఆమె వెళ్లిన చోటికెల్లా ఆమె ననుసరించి ఆమె నెలాగయినా చనువు చేసుకోవాలని చూశారు. డాబైన దుస్తులు వేసుకొని ఆమె ముందు తిరిగారు. ఆమెకు ప్రేమ లేఖలు వ్రాశారు. ఆమెకోసం ఎంత డబ్బైనా ఖర్చు పెడ్తామన్నారు. చివరికి బెదిరించి, అల్లరిచేసి లొంగ దీద్దామని

—45వ పేజీ చూడండి

**చూశారు. కాని ఈ పరీక్ష [illegible] నిలబడింది. ఆమె**

తామున్న సమాజంలో చదువుకొని, సాధారణ అందం కలిగి, మగవారితో సరిసమానంగా ఉద్యోగం చేయదల్చుకున్న ఏ యువతైనా ఈ అవస్థలన్నీ పడవలసిందేనని లీల గ్రహించింది. వాటికి తగి నట్లే ప్రవర్తించేది. చివరకు, ఈమె గురించి తాము శ్రమపడి లాభంలేదని వాళ్ళు తమ ప్రయత్నాలు విరమించుకొన్నారు. చాలావరకు ఆమె తానొక పురుషునివంటిదేననేలన్నట్లు ప్రవర్తించేది. తనకి తోచిన మాటస్పష్టంగా చెప్పేసేది.

లీల అంతరాళంలో ఒక విశేషోద్దేశం వుంది. తమ తండ్రికి తాము ముగ్గురు ఆడపిల్లలే అవటం వల్ల, తామందరూ అందులో పెద్దదైన తాను ముఖ్యంగా పెళ్లి చేసేసుకుంటే తండ్రికి సేవ చెయ్య లేమనీ, అందువల్ల పురుషునివలెనే తాను ఉద్యోగం చేసి తలి తండ్రులను సుఖపెట్టాలనీ, అందుకొరకు పెండ్లి మానెయ్యాలనీ వుంది. దానికితోడు ఆమెకు ఏ పురుషుడిలో చూసినా, స్వార్థం, స్త్రీ జాతిని నిర సనగా చూసే అహంభావం కన్పించడంవల్ల, తనకు నచ్చిన పురుషుడు దొరకడం దుర్లభమనీ, ఎవరినో ఒకరిని పెళ్లి చేసుకొని, జీవితాంతం బాధపడేకన్నా, పెళ్లి లేకుండా స్వేచ్ఛగా ఒంటరి జీవితం గడపాలని కూడా వుంది.

ఆమెను స్త్రీ అనే ప్రత్యేకతతోకాక, సహజ మైన స్నేహంతోనూ, ఆత్మీయతతోనూ పలక రించినవాడూ, సదా ఆమెతో ఆవిధంగా మెలిగే వాడూ ఒక్క రవీంద్రనాథ్ మాత్రమే ఆమెకు కన్పించాడు. అతను ఆమెవద్ద ఏ విధమైన దాపరికం లేకుండా మెలిగేవాడు. తన కష్ట సుఖాలన్నీ ఆమెతో చెప్పుకొనేవాడు. ప్రతి చిన్న విషయంలోనూ ఆమె సలహా అడిగేవాడు. ఆమె ఏదైనా సలహా ఇస్తే వెంటనే పాటించేవాడు.

ఇంటి దగ్గర్నుంచి, తన తల్లి దగ్గరనుంచిగాని, చెల్లెళ్లవద్దనుంచిగాని, ఏవైనా ఉత్తరాలొస్తే అవన్నీ ఆమెకు చదివి విన్పించేవాడు. తను చేసే ఖర్చుల సంగతి కూడా ఆమెకు చెప్పేవాడు. లీల అప్పు డప్పుడు తనకీ విషయాలన్నీ ఇతను చెప్పడం తను వాటిని వోపికగా విని సలహా లివ్వడం, ఇవన్నీ తనకు అనవసరమైన పనులేమో ననుకొనేది. తను అసలు అంత లోతుగా అతని వ్యవహారాల్లో కలగజేసుకోవడం అనవసరమనుకొనేది. మళ్లీ అతను బిక్కమొహం వేసుకొని, "లీలగారూ! మా అమ్మ దగ్గర్నుంచి ఉత్తరం వచ్చిందండీ" అనేసరికి, అతని మొహంలో ఆ దిగులెందుకు వచ్చిందో, ఆ దిగుల్ని పోగొట్టడ మెలాగో ఆలోచించి కనుక్కొనేదాకా ఆమెకు తోచేది కాదు

"ఏమని వ్రాసారు?" అని అడిగేది.

"ఏముంది. ఇంటిదగ్గర చాలా అవస్థగా వుందిట. డబ్బేమైనా పంపమని వ్రాసింది. ఎంత జాగ్రత్తగా వాడుతున్నా, నేను వాళ్లకు ఎక్కువ పంపలేకుండా వున్నానండీ" అని రవీంద్రనాథ్ తన అసమర్థతకు విచారించేవాడు.

"అవును పాపం మీరు మాత్రం ఏం జేస్తారు? ఇక్కడ ఖర్చులలాటివయ్యె. మీ జీతం తక్కువ.

# స్నేహం

16-వ పేజీ తరువాయి

అందులో మీ భోజనం ఖర్చూ, కాఫీ హోటలు ఖర్చు......"

"కాఫీ హోటలుకు వెళ్లడం మానేసానండీ. మీరు చెప్పారుగా కాఫీ హోటలు ఖర్చు మానెయ్య మని. అప్పటినుంచీ రోజూ విపరీతమైన తలనొప్పి వస్తున్నా, అలాగే బాధపడుతున్నాను. ఒకొక్కొక్క ప్పుడు భరించలేనంతగా వుంటుంది........ఆ! అదేమిటి? మీ కండ్లలో నీళ్ళు వస్తున్నాయే?"

"అబ్బే! ఏంలేదులెండి" అని, మొహం ప్రక్కకి తిప్పేసి కళ్ళు తుడుచుకొంది లీల. తను నెలరోజుల క్రితం గట్టిగా కాఫీ హోటలు ఖర్చు మానెయ్యరాదా? అని అడగడం, అతను, "అలాగే" అనడం తనకు గుర్తుంది. కాని రోజుకు అయిదారు సార్లు కాఫీ త్రాగందే వుండలేని రవీంద్రనాథ్, తన

---

రండి! రండి! ఈ పెట్టెలో ఎంత డబ్బు ఉందో లెక్కపెడదాం" దొంగలనాయకుడు తోటివారిని ఆహ్వానించాడు.

"పోనిద్దూ! ఇప్పుడు బాగా అల సటగా ఉంది. రేపుపొద్దున్న దిన పత్రిక చూస్తే పెట్టెలో ఎంత ఉందో తెలుస్తుందిగా" ఒకడు బద్ధకంగావళ్లు విరుచుకుంటూ అన్నాడు.

ఎస్. కోటేశ్వరరావు (సామర్లకోట)

---

మాటమీద నిలువకొద్దీ, కాఫీ హోటలుకు వెళ్లడం మానెయ్యడం, విపరీతమైన నొప్పితో బాధపడడం, ఆమె నాశ్చర్య పరచడమేకాక, ఆమె హృదయాన్ని కరిగించివేసి, ఆమె కంటిలో నీరు తెప్పించింది. కాని, ఆమె పైకిమాత్రం "కంట్లో ఏదో నలక పడింది. ఇప్పుడే వస్తానుండండి" అని ఇంటిలోపలికి వెళ్లింది. పది నిముషాలలో కాఫీ తయారుచేసి, ఇంట్లోంచి తీసు కొచ్చి ఇచ్చింది రవీంద్రనాథ్ కి. ఆమె మొహంలో ఒక విధమైన సిగ్గుతో, "నాది పొరపాటు. కాఫీ ఖర్చు తగ్గిస్తే మంచిదనే వుద్దేశంతో అన్నాను కాని, పూర్తిగా మానెయ్యమని నా అభిప్రాయం కాదు" అంది లీల.

"బ్రతికించారు. కాఫీ త్రాగితే మీ రసలు ఒప్పు కోరేమో ననుకున్నా. ఇకనుంచి రోజుకు రెండుసార్లు మాత్రమే తాగుతాను. ఏమంటారు?

లీల ఏమంటుంది? ఇంత అమాయకుడైన యువ కు డెక్కడైనా వుంటాడా? అని తనలో తను ప్రశ్నించుకొంటోంది. ఆమె పైకిమాత్రం "అలాగే చెయ్యండి" అంది.

**ఆరునెలల కాలంలో చాలా సంఘటనలెన్నో** జరిగిపోయాయి. ముఖ్యంగా రవీంద్రనాథ్ ఆఫీసు పనిలోనూ, 'సేల్సు'లోనూ సరిగా శ్రద్ధ చూపిం చటంలేదని సత్యమూర్తి అన్నప్పుడల్లా రవీంద్ర నాథ్ తన రూముకువచ్చి దిగులుపడుతూ కూచోడం లీల అతన్ని ఓదార్చడం అనేకసార్లు జరిగింది.

రవీంద్రనాథ్ తన శక్తినంతా ఉపయోగించి పనిచేస్తూ, కూడా సత్యమూర్తిని మెప్పించలేక పోతున్నాడు. ఒకొక్కొక్క నెల గడుస్తుండగానే ఆ నెలలో రవీంద్రనాథ్ చేసిన సేల్సూ, అతడు చేసిన ఆఫీసుపనీ, సత్యమూర్తి పరీక్షించి విమర్శి స్తుండేవాడు. అతనికి రవీంద్రనాథ్ పని ఎంత మాత్రమూ నచ్చేదికాదు.

"మిస్టర్ రవీంద్రనాథ్ ఈ 'ఫైను'కు మీరు పనికిరారని నా అభిప్రాయం. మీ సేల్సు చాలా 'పూర్'గా వున్నాయి. మీరు బుక్ చేస్తున్న ఆర్డర్లు వల్ల కంపెనీకి చాలా నష్టం వస్తోంది. మీ ఫాదర్‌లాగే మీరు టీచింగ్‌లైనుకువెళ్తే మంచిది. 'బిజినెస్'లో చాలా తెలివితేటలూ, చురుకుదనం వుండాలి. నేను మీ గురించి పార్థసారధిగారితో ఆయన వచ్చినప్పు డల్లా 'రికమెండ్' చేస్తున్నాను. ఆయనకు మిమ్మల్ని వుంచటం ఏమాత్రం ఇష్టంలేదు. నేను ఎంతో నచ్చ చెప్పి మీ ఉద్యోగం పోకుండా కాపాడుతున్నాను" అని సత్యమూర్తి చెప్తుండేవాడు. ఈ ఆరు నెలల లోనూ సుమారు అయిదారుసార్లు పార్థసారధిగారు బెజవాడవచ్చి వెళ్లడం జరిగింది. కాని ఆయన వచ్చిన సమయాలలో సత్యమూర్తి ఆదేశంమీద రవీంద్ర నాథ్ కు కాంపులు తిరుగుతూ వుండటంవల్ల, ఆయన కంటబడే అవకాశం లభించలేదు.

ఆరోజు మధ్యాహ్నం రవీంద్రనాథ్ ఆఫీసులో పని చేసుకుంటూవుంటే సత్యమూర్తి అతనిని పిలి చాడు. "మిస్టర్ రవీంద్రనాథ్, హఠాత్తుగా పార్థసారధిగారు వస్తున్నారు. ఆయన నా కిదివరకే నిన్ను ఉద్యోగంలోంచి తీసెయ్యమని చెప్పారు. అయినా నేను ఆయనకు స్వయంగా నచ్చచెబుదామని, నిన్ను తీసెయ్యకుండా వుంచాను. నా శాయశక్తులా నీ ఉద్యోగం వుంచటానికి ప్రయత్నిస్తాను. నీ గురించి చెప్పవలసిందంతా చెబుతాను" అన్నాడు సత్యమూర్తి.


ఖిన్నవదనంతో, "మీకు చాలా కృతజ్ఞుణ్ణి" అన్నాడు రవీంద్రనాథ్, మనసులో నిరుత్సాహం వ్యాపిస్తూ.

"ఇంకో విషయం. ఆయనకు నిన్ను పరిచయం చేస్తాను. ఆ సమయంలో నువ్వేమీ మాట్లాడొద్దు, ఆయన అడిగిన వాటికి జవాబివ్వటం, ఆయన ఏదైనాచెప్తే విని బయటికి వచ్చెయ్యడం. అంతకు తప్ప నువ్వేమీ మాట్లాడవద్దు. మనమేమైనాఅంటే ఆయనకు చాలా కోపం వస్తుంది" అన్నాడు సత్య మూర్తి.

"సరే"నని తల యూచాడు రవీంద్రనాథ్. తన ఉద్యోగం నిలుస్తుందనే నమ్మకంలేక, మెల్లిగా అడు గులు వేసుకుంటూ వెళ్లి తన సీటులో కూర్చున్నాడు.


మరొక అరగంటపోయాక పార్థసారధిగారు కారులో దిగివచ్చారు. ఆయన సరాసరి మేనేజరు సత్యమూర్తి వున్న గదిలోకి వెళ్లిపోయారు. ఒక గంటసేపు ఆయన మేనేజరుగారితో మాట్లాడారు. లీలకు కొన్ని ఉత్తరాలు డిక్టేట్ చేశారు.

# మీ ఇంటిలో కొత్తవి!
## రాగి అడుగుతోనున్న
# స్టెయిన్‌లెస్ స్టీల్
### దాని రాగి అడుగు వండేపదార్థములు అడు గంటకుండాను, మాడిపోకుండాను నిరోధించును



స్టెయిన్ లెస్ స్టీల్ యావజ్జీవ పెట్టుబడి. శుభ్రంగా వుంచుకొనుట, శుభ్ర పరచుట సులభం. దానిని తోమి తొలిచి, ఆరనీయండి, అంతే. స్టెయిన్ లెస్ స్టీల్ వంటలకు దివ్యమైనది. అది పూర్తిగా రుచి రహితం, దాని రాగి అడుగు వండే పదార్థములు అడుగంటకుండాను, మాడిపోకుండాను నిరోధించును. మీ స్థానిక స్టోర్సులో స్టెయిన్ లెస్ స్టీల్ ఉపకరణములు లేని యెడల వాటిని సప్లయిచేసే షాపులకోసం దిగువ చిరునామాకు వ్రాయండి.

**NICKEL INFORMATION BUREAU PRIVATE LTD.,**
United Bank of India Building,
Sir Phirozeshah Mehta Road, Bombay I.




## స్నేహం

రవీంద్రనాథ్‌ని మేనేజరుగారు రమ్మంటున్నారని ప్యూన్ వచ్చి చెప్పాడు. రవీంద్రనాథ్ పిరికి గుండెలతో మేనేజరు గది ప్రవేశించాడు. అప్పటి కప్పుడే పార్థసారధిగారు బయటకు వెళ్ళడానికి సిద్ధంగా వున్నారు. రవీంద్రనాథ్ ఆయనకు నమస్కరించాడు.

సత్యమూర్తి ఆంగ్లంలో పార్థసారధిగారితో, "ఇతనేసార్ నేను మీకు చెప్పిన వ్యక్తి. ఒకసారి మీ దర్శనం చెయ్యాలని కోరాడు."

పార్థసారధిగారు రవీంద్రనాథ్ వైపు చూసి, ఆంగ్లంలో, "నేను చాలా విచారిస్తున్నాను. విధిలేక మిమ్మల్ని వుద్యోగంలోంచి తీసివెయ్యవలసివస్తోంది" అని మర్యాదగా చెప్పాడు. రవీంద్రనాథ్ ఆశ్చర్యపోయి ఏమీ మాట్లాడలేదు. ఏదో మాట్లాడదామనుకొని, సత్యమూర్తి మొహంచూసి ఆగిపోయి తల వంచుకొన్నాడు.

"నేను వెళ్ళవలసిన టైము అయింది. వెళ్తాను" అని సత్యమూర్తితోచెప్పి పార్థసారధిగారు వెళ్లిపోయారు.

ఆయన వెళ్లిపోయిన తరువాత, సత్యమూర్తి రవీంద్రనాథ్ తో, "నేను నీ గురించి ఎంతో శ్రమపడి చెప్పాను. కాని లాభం లేకపోయింది. క్యాషియర్ వద్దకువెళ్లి నీకు రావలసిన జీతం పుచ్చుకో" అన్నాడు.

"అది నా దురదృష్టం" అంటూ రవీంద్రనాథ్ మేనేజరు గదినుంచి బయటకు వచ్చాడు.

ఆఫీసు వదిలిపెట్టివచ్చి తన రూములో ఒక్కడూ విచారిస్తూ కూచున్నాడు రవీంద్రనాథ్. మళ్లీ తన అసమర్థత తనకు రుజువైంది. సత్యమూర్తి తనకెంతో ఉపకారం చెయ్యదల్చుకొన్నాడు. అయినా తను దానిని నిలబెట్టుకోలేకపోయాడు. తను ఈ ఆరు నెలలనుంచీ ఎంతో శ్రమపడి 'సేల్సు' చేశాడు. ఆఫీసులో ఒక రిద్దరు గుమాస్తాలు తన సేల్సునుచూసి మెచ్చుకున్నారు. కాని సత్యమూర్తి మెప్పును పొందలేకపోయాడు. అదే తన తండ్రయితే......? ఎంతో సమర్థత చూపించివుండేవాడు!

"మీరు నా కోసం ఆగకుండా తొందరగా వచ్చేశారేం?" అంటూ లీల అతని గదిలోకి ప్రవేశించింది.

రవీంద్రనాథ్ దీనంగా "నా ఉద్యోగం పోయిన సంగతి మీకు తెలుసుగా!" అన్నాడు. అతనిని చూస్తుంటే లీలకు నవ్వు వచ్చింది. జాలి కూడా వేసింది. చిన్న చిరునవ్వు నవ్వింది.

"దానికొరకు బెంగపెట్టుకుంటున్నారా? ఈ ఉద్యోగంపోతే మరో ఉద్యోగం సంపాదించచ్చు. సమర్థతవుంటే ఎన్ని ఉద్యోగాలైనా సంపాదించవచ్చు. దాని కింత ఆలోచన ఎందుకు?"

"మరి, నేను సమర్థుణ్ణి కానేమో అని....."

"అలా అని ఎవరన్నారు? మీరు ఈ ఆరు నెలలలోనూ చేసిన 'సేల్సు' ఇంతవరకూ ఎవ్వరూ చెయ్యలేదు. ఈ ఊళ్లో బోలెడు కంపెనీలున్నాయి. మీరు సంపాదించిన అనుభవంతో వేరొక కంపెనీలో సులభంగా ఉద్యోగం పొందగలరు. నేను కూడా వాకబు చేస్తున్నాను. నాకు కూడా ఈ కంపెనీలో మానేసి మరోచోట చేరాలని వుంది" అంది లీల.

రవీంద్రనాథ్‌కు పోయిన ఉత్సాహమంతా తిరిగి వచ్చినట్లైంది. ఈ ప్రపంచంలో తను చేసిన పనిని మెచ్చుకునే వాళ్ళొకరైనా వున్నారు. లీల అన్న మాటలు అతని కెంతో బలా నిచ్చాయి. అతని మొహంలో విచార రేఖలు నశించి, సంతోషరేఖలు విజృంభించాయి. లీల అది గమనించింది.

"ఇవాళ మనం సినిమాకి వెళ్ళాలి. పూర్ణా థియేటరులో మంచి పిక్చరు వచ్చింది. త్వరగా తయారవండి" అని చెప్పి, లీల తన యింట్లో కెళ్ళింది. రవీంద్రనాథ్ ఉత్సాహంగా బట్టలు వేసుకో నారంభించాడు. లీల చెప్పినట్లు, తను ఈ ఉద్యోగం పోయిందన్న దిగులు మర్చిపోవాలి. మరో ఉద్యోగం వెంటనే సంపాయించాలి.

లీలా, ఆమె చెల్లెలు వనజా, రవీంద్రనాథ్, ముగ్గురు సినిమా కెళ్ళారు. దారిలో ఏవేవో ఇతర విషయాలు అనేకం సరదాగా మాట్లాడారు. సినిమా సగం అయ్యేసరికి, రవీంద్రనా తన ఉద్యోగం పోవడంగురించి మర్చిపోయాడు. యదాలాపంగా, "పార్థసారధిగారు తిరిగి మద్రాసు వెళ్లిపోయారా?" అని అడిగాడు లీలని.

"లేదు. ఎవరో స్నేహితులఇంట్లో వివాహానికి వచ్చారట. రేపు కూడా వుంటారు. రేపు పదింటికి ఆఫీసుకు వస్తారట" అంది లీల.

సినిమా పూర్తయ్యాక లీల సినిమాని చాలా విమర్శించింది. రవీంద్రనాథ్ ఆమె విమర్శను ఖండించాడు. ఉత్సాహంగా తనకు తెలిసిన విషయా లనేకం చెప్పాడు. లీలనూ, వనజనూ తెగ నవ్వించాడు. రోడ్డుమీదే కొన్నిపాటలు పాడాడు. కొంచెం యాక్షను కూడా చేశాడు. లీలకు అతను మరీ అందంగా కన్పించాడు.

మరునాడు ప్రొద్దున్న ఎనిమిది గంటలకి సూటు వేసుకొని రవీంద్రనాథ్ బయటకు వెళ్తూంటే, లీల, అతను ఇంత ప్రొద్దున్నే ఎక్కడికి వెళ్తున్నాడా? అని ఆశ్చర్యపోయింది. తరువాత అతనే చెప్తాడులే అని వూరుకుంది.

పార్థసారధిగారు బెజవాడ వచ్చినప్పుడు, సాధారణంగా ఒక స్నేహితుడు ఇంట్లో దిగుతారు. అతనిపేరు కృష్ణారెడ్డి. పెద్ద వ్యాపారస్తుడు. చాలా భాగ్యవంతుడు.

కృష్ణారెడ్డి మేడమీద తన కోసం ప్రత్యేకించబడిన గదిలో పేపరు చదువుకుంటున్న పార్థసారధిగారితో నౌకరువచ్చి, ఆయనను కలుసుకోవడంకోసం ఎవరో ఒక యువకుడు వచ్చాడని చెప్పాడు. అతన్ని పిలవమని ఆయన చెప్పారు.

రవీంద్రనాథ్ పార్థసారధిగారి గదిలోకి ప్రవేశిస్తూ, ఆయనకు నమస్కరించి, "నేను మీ పరిచయం చేసుకోవాలని వచ్చాను" అన్నాడు. పార్థసారధిగారు అతని మొహంవేపు చూస్తూ, "ఓ! మీరా! ఉద్యోగం విషయం మాట్లాడాలని వచ్చారా?" అన్నాడు.

"ఉద్యోగం సంగతలా వుండనీయండి. నేను తమకు గుర్తున్నానా?" అని అడిగాడు రవీంద్రనాథ్.

"మిమ్మల్ని ఎక్కడో చూసినట్లుంది. మీపేరు?"

"ఆ వివరాలేమీ సత్యమూర్తి చెప్పలేదా?"

"ఏదో చెప్పాడు. మర్చిపోయాను."

"పోనీ! నేను రామకృష్ణగారి అబ్బాయి నని చెప్పాడా?"

పార్థసారధిగారు రామకృష్ణగారిపేరు వినగానే, ఆశ్చర్యంగా, "ఏమిటీ? రామకృష్ణ అంటే నా మిత్రుడు...."

"అవును. అనంతపురం ఆర్ట్సు కాలేజీ సైకాలజీ లెక్చరరు స్వై. రామకృష్ణగారు మా నాన్న."


పార్థసారధిగారు పెల్లుబికిన సంతోషంతో, నువ్వు రామకృష్ణగా రబ్బాయివా! చాలా సంతోషం. ఇలారా! నా ప్రక్కన కూచో. అయితే చెప్పేవుకావేం" అని రవీంద్రనాథ్‌ని తన మంచంమీద కూర్చోపెట్టుకొని, "నిన్ను చిన్నప్పుడు చూసాను. మీ నాన్న పోయిన సంగతి నాలుగు నెలల్రకింద నాకు తెలిసింది. ఇంకా నేను అనంతపురంవచ్చి నిన్ను కలుద్దామనుకుంటున్నాను. నువ్వు, నా ఆఫీసులో ఎప్పుడు చేరావు? సత్యమూర్తి నా కీ సంగతేమీ చెప్పలేదే?" అన్నారు.

"అదే నాకూ ఆశ్చర్యంగావుంది. పదేళ్ల క్రిందట మీరు మా యింటికి వచ్చారు. అప్పుడు నాకు మీ పేరు తెలియదు. నిన్న మిమ్మల్ని చూడగానే గుర్తుపట్టాను. మీరు మా యింటికి వచ్చినప్పుడు నేనంటే ఎంతో ప్రేమ చూపించారు. అందుకని ఆ చనువు తీసుకొని మిమ్మల్ని కలుసుకోడానికి వచ్చాను. నిన్న ఆఫీసునుంచి వెళ్లిన తరువాత, నాకు,సత్యమూర్తి నా గురించి మీకేమీ చెప్పివుండడని అనుమానం వేసింది."

"అసలేమీ చెప్పలేదు. ఎవరో వాళ్లవూరివాడు తన ప్రాణాలు తీసేస్తూ, ప్రాధేయపడుతూంటే జాలి దల్చి నాలుగునెలలు సేల్సుమాన్ పని ఇచ్చానని, అతన్ని తీసెయ్యదల్చుకున్నానని చెప్పాడు. అయితే ఇదంతా నాటకం అన్నమాట! సరే వాడి సంగతంతా తరువాత కనుక్కుంటాను. ముందు నీ సంగతి చెప్పు" అని అడిగారు పార్థసారధిగారు.

రవీంద్రనాథ్ తను, తండ్రిపోయిన దగ్గర్నుంచి పడిన కష్టాలన్నీ వివరంగా చెప్పుకొచ్చాడు. బెజవాడ తను ఉద్యోగాన్వేషిగా రావడం, సత్యమూర్తి అన్న మాటలూ, చివరకి తను పార్థసారధిగార్ని మద్రాసు వెళ్ళి కలుస్తానంటేవద్దని తనకి అతను ఈఉద్యోగమివ్వడం, అప్పటినుంచీ జరిగిన విషయాలూ—అన్నీ వివరంగా చెప్పాడు.

అతను చెప్పిందంతా విని పార్థసారధిగారు సత్యమూర్తిమీద మండిపడ్డారు." "ఇది వాడు ఆడిన 'డబుల్ గేమ్'! నావల్ల నీకేమీ సహాయం జరక్కుండా ఈ ఎత్తు ఎత్తాడు. నేను స్వయంగా నిన్ను ఉద్యోగంలోంచి తీసేసినట్లు నీకు అభిప్రాయం కలిగించాడు. నువ్వు నా దగ్గరకు రావడం మంచి పని చేశావు. ఇక నువ్వేమీ దిగులు పెట్టుకోకు. రేపు నాతో మద్రాసు వచ్చేసెయ్యి" అన్నారు పార్థసారధిగారు. టైము పదిగంటలు అవడంవల్ల ఆఫీసుకు వెళ్లేందుకు లేస్తూ. రవీంద్రనాథ్ కూడా లేచి నిల్చున్నాడు. పార్థసారధిగారు కోటు తొడుక్కుంటూ,



## చిన్నపిల్లల ప్రశ్నోత్తరాలు

1. ఏ ఖండమును నల్లఖండమని పిలుతురు?
2. ఏ చక్కెరతో మిఠాయిలు రుచికరంగా ఉంటాయి?

నైజామ్ షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్,
హైదరాబాదు (ఎ.పి.)

NSZ 1311 TG



# కుటుంబము అంతకీ...


కాల్గేట్ ఆల్-పర్పస్ టాల్కులో వింతైన పుష్పముల
చాలసేపు ఉండే పరిమళము లభిస్తుంది




పొడుపు మరియు పేరుగాంచిన కాల్గేట్ నాణ్యత....



స్నానానంతరము, దుస్తులు ధరించే ముందు మరియు వీధిలోకి వెళ్లనపుడు, కాల్గేట్ టాల్కును మీ ఒళ్లంతా జల్లుకోండి....



మృదువైన మరియు సౌమ్యమైన యీ పౌడరు పాపాయి లేత చర్మమునకు దివ్యమైనది.




## కాల్గేట్
CAPT G.L.TEL. ఆల్-పర్పస్ టాల్క్


# స్నేహం

"అసలు సత్యమూర్తి ఈ ప్లాను ఎందుకు వేశాడో తెలుసా?" అన్నారు.

"తెలియదు?" అన్నాడు రవీంద్రనాథ్.

"బెజవాడ ఆఫీసులో ఒక క్రొత్త మేనేజర్ని వేసు కొని సత్యమూర్తిని హెడ్డాఫీసుకు పిలుపిస్తానని చెప్పాను. ఆ కొత్త పోస్టుకు తన బావమరది నొకణ్ణి రికమెండు చేస్తున్నాడు. అందుకు నువ్వు పోటీ తగులుతావేమోనని ఈ ఎత్తు ఎత్తాడు."

"అలాగా!" అన్నాడు రవీంద్రనాథ్ తెల్లపోతూ.

"కాబట్టి నిన్నే ఈ ఆఫీసుకు మేనేజరు చేస్తాను" అన్నారు నవ్వుతూ ఆయన. రవీంద్రనాథ్ ఆయనకు తన కృతజ్ఞత తెల్పాడు. ఆయన బయట తనకొరకు వేచియున్న కారులో కూచొని రవీంద్రనాథ్ ని సాయంకాలంవచ్చి తనని కలియమని చెప్పారు. ఆయనవద్ద సెలవు తీసుకొని తన రూమువైపు కదిలిపోయాడు రవీంద్రనాథ్.

ఆనాళ రాత్రి లీలతో మాట్లాడుతూ రవీంద్రనాథ్ జరిగినదంతా చెప్పాడు. లీల అతనితో పార్థసారధిగారు ఆఫీసుకువచ్చి సత్యమూర్తిని చాలా కేక లేశారని, అతను ఆయన కాళ్లమీదపడి క్షమాపణ వేడుకున్నాడనీ చెప్పింది.

"సత్యమూర్తి మిమ్మల్నిలా మోసం చేశాడని ఎలా తెలుసుకున్నారు" అని లీల అడిగింది. దానికి రవీంద్రనాథ్, "మొదట్లో పార్థసారధిగారే నన్ను నిరాదరించారని కృంగిపోయాను. కాని ఆ సాయంకాలం మీ మాటలు నాకెంతో ధైర్యాన్నిచ్చి, కొత్త ఆలోచనలు నాలో రేకెత్తించాయి. ఆ రాత్రి చాలాసేపు అనేక విధాల ఆలోచించాను. నాలోవున్న లోపమేమిటా అని నన్ను నేను ప్రశ్నించుకున్నాను నాకేమీ కన్పించ లేదు. చివరికి ఇది సత్యమూర్తి లోపం ఎందుకు కాకూడదు? అని ఆలోచించాను. అప్పుడు అతను నన్ను మోసంచేసి వుండచ్చునని తట్టింది. అయినా అతని పాపాన అతను పోతాడులే అని వూరుకుందా మనిపించింది. కాని అలా వూరుకోవడంవల్ల నా చేత కాని తనమే బయల్పడుతుంది. అతని కోరిక నెరవేరుతుంది. నాకు అలా వూరుకో బుద్ధి వెయ్యలేదు" అన్నాడు.

"మొత్తానికి మీరు చాలా తెలివైనవారు" అంది లీల.

"అదంతా మీ ప్రోత్సాహమేకాని, నా తెలివికాదు. నా అదృష్టంవల్ల మీ స్నేహం లభ్యమైంది. మిమ్మల్నెప్పటికీ మర్చిపోను" అన్నాడు రవీంద్రనాథ్. లీల, అతని ఉద్దేశమేమిటా? అని అతని కళ్లలోకి చూసింది. అతను కూడా తనవైపే ప్రేమగా చూస్తుండడం చూసి, సిగ్గుపడి తను యింట్లోకి వెళ్లిపోయింది.

★